# సంవిధానపు (నూట ఐదవ సవరణ) చట్టము, 2021

[18 ఆగస్టు, 2021]

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా చట్టము చేసినది.

1. (1) ఈ చట్టమును సంవిధానపు (నూట ఐదవ సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి *తేదీన అమలులోనికి వచ్చును.

2. సంవిధానపు 338బి అనుచ్ఛేదములోని, ఖండము (9)లో, క్రింది వినాయింపును చొప్పించవలెను, అదేదనగా:-

''అయితే ఈ ఖండములో నున్నదేదియు 342ఏ అనుచ్ఛేదపు ఖండము (3) ప్రయోజనములకై వర్తించదు.''.

3. సంవిధానపు 342ఏ అనుచ్ఛేదములో,

(ఏ) ఖండము (1)లో, ''ఈ సంవిధానపు ప్రయోజనమునకై సామాజికంగా మరియు విద్యావిషయకముగా వెనుకబడిన తరగతులు'', అను పదములకు బదులుగా ''కేంద్ర ప్రభుత్వ ప్రయోజనమునకై కేంద్ర జాబితాలోని సామాజికంగా మరియు విద్యావిషయకంగా వెనుకబడిన తరగతులు'' అను పదములను ఉంచవలెను;

(బి) ఖండము (2) తరువాత, క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా:-

''**విశదీకరణ:** ఖండములు (1) మరియు (2) ప్రయోజనమునకై, ''కేంద్ర జాబితా'' అను పదబంధము అనగా కేంద్ర ప్రభుత్వముచే తయారు చేయబడి మరియు దాని కొరకు నిర్వహించబడుతున్న సామాజికంగా మరియు విద్యా విషయకముగా వెనకబడిన తరగతుల జాబితా అని అర్థము.

(3) ఖండములు (1) మరియు (2)లలో ఏమి ఉన్నప్పటికినీ, ప్రతి రాజ్యము లేదా సంఘరాజ్యక్షేత్రము శాసనము ద్వారా తన స్వంత ప్రయోజనము కొరకు సామాజికంగా మరియు విద్యావిషయకంగ వెనుకబడిన తరగతుల జాబితాను తయారుచేసి మరియు నిర్వహించవలెను, దానిలోని నమోదులు కేంద్ర జాబితా కంటే భిన్నంగా ఉండవచ్చును.

4. సంవిధానపు 366వ అనుచ్ఛేదములో ఖండము (26సి)కి బదులుగా, క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా:-

''(26సి) సామాజికంగా మరియు విద్యా విషయకముగా వెనుకబడిన తరగతులు'' అనగా కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్యము లేదా సందర్భానుసారముగా సంఘరాజ్యక్షేత్ర ప్రయోజనమునకై 342ఏ అనుచ్ఛేదము క్రింద భావించబడినట్టి వెనుకబడిన తరగతులు అని అర్థము.''.

---

*** ఇది 2021 సెప్టెంబరు 15వ తేదీ నాటి అధిసూచన నెంబరు ఎస్.ఓ.4063 (ఇ) ద్వారా అమలులోనికి వచ్చింది.**